## యశస్వినీరెడ్డి నామినేషన్ డౌటే...

- భయం...భయంతో నామినేషన్ వేసిన యశస్వినిరెడ్డి
- లాయర్‌తో కలిసి వచ్చి నామినేషన్...
- ఆమె వెంట కనిపించిన నియోజకవర్గ నాయకులు
- ఆర్‌వోకు సమర్పించని బీఫాం...ఏ ఫాం...
- అయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు...

పాలకుర్తి రూరల్, నవంబర్ 9 : పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఆది నుంచి వివాదాలతో నడుస్తోంది. తొలుత అత్త వచ్చారు... తర్వాత కోడలు వచ్చారు...అత్తకు పౌరసత్వం లేకపోవడంతో చివరికి కాంగ్రెస్ సీటు కొడలికి దక్కింది...కోడలి వారసత్వం ఓటు మీద అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.. దీంతో చివరికి కోడలు యశస్వినీరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు ఆర్‌వో కార్యాలయ సమీపంలో అర్ధగంట సేపు ఆగారు. తీరా చివరికి ఆర్‌వో కార్యాలయానికి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు సమయంలో కూడా యశస్వినీరెడ్డి భయంభయంతోనే కనిపించారు. ఓటు హక్కుపై వివాదం ఉండడంతో తన లాయర్ నిమ్మని శేఖర్‌రావుతో కలిసి వచ్చి నామినేషన్ వేశారు. నామినేషన్ సమయంలో లాయర్, తన అత్త ఝాన్సీరెడ్డి, తన బంధువు మాత్రమే వచ్చారు. ఆమె వెంట నియోజకవర్గ, పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు ఎవరూ లేకపోవడం గమనార్హం. నామినేషన్ సమయంలో ఆర్‌వో రోహిత్‌సింగ్ యశస్వినీరెడ్డి నామినేషన్‌పై పలు ప్రశ్నలు అడిగారు. యశస్వినీరెడ్డి ఓటు హక్కు సర్టిఫైడ్ కాపీ ఒరిజినల్ కావాలని అడిగారు. పార్టీ ఏ ఫాం, భీ ఫాంలు 10వ తేదీ 3గంటల లోపు అందజేయాలని ఆర్‌వో సూచించారు. దీంతో యశస్వినిరెడ్డి తరపున ఆమె అత్త ఝాన్సీరెడ్డి, లాయర్ శేఖర్‌రావులు రేపటి లోగా అందజేస్తామని ఆర్‌వోకు వివరించారు. నామినేషన్ సమయంలో పార్టీ అందజేసిన భీఫాం, ఏ ఫాం ఎందుకు ఆర్‌వోకు అందజేయలేదని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీతోపాటు నియోజకవర్గ ప్రజల్లో అయోమయం నెలకొంది. స్క్రూటినీలో యశస్వినీ నామినేషన్ ఉంటుందా..? తిరస్కరణకు గురవుతుందా..? అని చర్చలు నడుస్తున్నాయి.

## చినమడూరులో వినూత్న ప్రచారం

దేవరుప్పుల, నవంబర్ 9 : చినమడూరులో గురువారం బీఆర్ఎస్ నాయకులు వినూత్న ప్రచారం నిర్వహించారు. సెలూన్‌లో గడ్డం చేస్తూ, మటన్ షాపులో మటన్ కొడుతూ, హోటల్‌లో పూరీలు చేస్తూ వాటి నిర్వాహకులను బీఆర్ఎస్‌కు ఓటెయ్యాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు జనగామ సంతోష్, ఏఎంసీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్, బీఆర్ఎస్ యూత్ నాయకుడు కాముని నర్సింహాస్వామి, మండల నాయకులు వంగ వెంకటేశ్వర్లు, గొడుగు మల్లికార్జున్, వంగ అర్జున్. మేడ అంజయ్య, గూడ నర్సయ్య, మడికొండ అంజయ్య, జనగాం పరశురాములు, బాషిపాక సోమయ్య, బత్తిని వెంకటేశ్వర్లు, ఇటికాల చంద్రయ్య ఉన్నారు.

### నీర్మాలలో ఇంటింటి ప్రచారం

దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం బ్యాచ్‌లుగా విడిపోయి గ్రామశాఖ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్ నేతృత్వంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, ఎడమ నర్సింహారెడ్డి, చిత్తరంజన్‌రెడ్డి, ఎడమ నరేందర్‌రెడ్డి, ఇంటి సంజీవరెడ్డి, కాసర్ల దయాకర్‌రెడ్డి, రామచంద్రు, బద్రి, ఇంటి నర్సిరెడ్డి, వడ్లకొండ ఉప్పలయ్య, యాదయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎర్రబెల్లికి విరాళం అందజేసిన మహిళలు



మంత్రికి డబ్బులు అందిస్తున్న మహిళలు

దేవరుప్పుల, నవంబర్ 9 : కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు రూ.5,400వేలు మంత్రి దయాకర్‌రావు నామినేషన్ ఖర్చులకు గురువా రం అందజేశారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లికి మహిళా సంఘాల నాయకులు గోలి రజిత నేతృత్వంలో ఈ విరాళం మంత్రి చేతికి అందించారు. ఆయన గెలుపును కాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు తీగల అనిత, కారుపోతుల సంధ్య, కారుపోతుల శ్రావణి,బొద్దుల మౌనిక, గోలి లక్ష్మి, రెడ్డిరాజుల కోమల పాల్గొన్నారు.

## కార్యకర్తలను కాపాడుకుంటా : మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, నవంబర్ 9 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చీమలబాయ్ తండాకు చెందిన మహిళలు, పెద్దతండా(బీ)గ్రామానికి చెందిన లకావత్ సోమ్లానాయక్ పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సుపరిపాలన సాధ్యమని, మూడోసారి సీఎం కావడం ఖాయమన్నారు.



గిరిజన యవ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



భారీ ర్యాలీగా బైక్‌లపై బయలుదేరిన గిరిజన యువత

# గిరిజనులను గోసపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

- గిరిజన వర్గీకరణకు రేవంత్‌రెడ్డి కుట్ర
- తండాలకు స్వయంపాలన తెచ్చిన కేసీఆర్
- తన గెలుపులో గిరిజనులదే కీలక భూమిక
- కాంగ్రెస్‌కు ఓటేస్తే పాతరోజులే
- దేవరుప్పల గిరిజన యువకుల సమ్మేళనంలో ఎర్రబెల్లి

దేవరుప్పుల, నవంబర్ 9 : మారుమూల ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని వ్యవసాయాధారిత కుటుంబాలైన గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాలుగా గోసపెట్టిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో గురువారం కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల స్థాయి గిరిజన యువ సమ్మేళనం జరుగగా మంత్రి ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు మూడు వేల ద్విచక్రవాహనాలపై గిరిజన యువత తరలిరాగా పోలీస్‌స్టేషన్ నుంచి తిరుమలా గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవాయిద్యాలు, పటాకులు పేలుస్తూ సాగిన ఈ ప్రదర్శనలో మంత్రి తన ప్రచార వాహనంలో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన గిరిజన సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ భూమిని నమ్ముకుని బతికే గిరిజన రైతు కుటుంబాలకు ఆనాడు కరెంటు లేక, సాగునీరు లేక, తండాకు విద్యుత్ వసతి లేక కనీస తాగునీరు సౌకర్యం లేక దీనస్థితిలో కాలం వెళ్లదీసేవారన్నారు. నేడు అదే తండాలను గ్రామపంచాయతీలుగా చేసి, వారికి స్వయంపాలన కల్పించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. తండాలకు రవాణా సౌకర్యం కల్పించి, వ్యవసాయానికి 24గంటల కరెంటు, మిషన్ భగీరథతో ఇంటింటికీ సాగునీటి లభ్యత కల్పించి, గిరిజనుల వలసలు ఆపిన ఘన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందన్నారు. నేడు గిరిజన రైతులు తలెత్తుకుని తిరుగుతున్నారని, మన ప్రాంతంలో అత్యధిక పంటలు పండిస్తున్న సమాజం గిరిజన సమాజమేనన్నారు. నేడు ఒక్కో రైతుపై ప్రతి సంవత్సరం రూ. లక్ష చెల్లించి ఉచిత కరెంటును సరఫరా చేస్తున్న ఘనత కేసీఆర్‌కు ఉందన్నారు.

### ఎస్టీ వర్గీకరణకు రేవంత్‌రెడ్డి కుట్ర

మైదాన ప్రాంతాల్లో సుభిక్షంగా బతుకుతున్న గిరిజనులకు నష్టం కలిగించే రీతిలో ఎస్టీల మధ్య వర్గీకరణ తేవాలనే కుట్రకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెరలేపారని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. ఈ వ్యవహారాన్ని తాను ఖండిస్తున్నానని అన్నారు. గిరిజనులు ఐక్యంగా ఉండి ఈ కుట్రను ఎదుర్కోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తండాలకు వస్తే నిలదీయాలని, కేసీఆర్ ద్వారా వచ్చిన సౌకర్యాలను తెలియజేయాలన్నారు. తండాల్లో నేడు జరిగిన అభివృద్ధిని వివరించి తామంతా కేసీఆర్ం వెంట, పాలకుర్తిలో దయన్న వెంట ఉంటామని తేటతెల్లం చేయాలన్నారు. కాగా జనగామలో మైదాన ప్రాంత గిరిజనులకు ఐటీడీఏ ఏర్పాటు చేయాలని మంత్రి ఎర్రబెల్లికి సేవాలాల్ సేవ జనగామ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ నేతృత్వంలో వినతిపత్రం సమర్పించగా మంత్రి సానుకూలంగా స్పందించారు

ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ దల్జీత్ కౌర్ అధ్యక్షత వహించగా, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, దేవరుప్పుల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, కొడకండ్ల ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, సేవాలాల్ అధ్యక్షుడు రాగ్యానాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యా, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాములు, మహేశ్, ఎంపీపీ రాంకోటి రాజ్‌కుమార్, పాలకుర్తి నుంచి ఎస్టీసెల్ యాకూబ్‌నాయక్, మహేందర్‌నాయక్, సురేశ్, నాగరాజు, శంకర్‌నాయక్, వెంకట్, దేవరుప్పుల బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బానోత్ నవీన్‌నాయక్, ఎస్టీసెల్ అధ్యక్షుడు గణేశ్, మధునాయక్, బంజారానాయక్ ఉన్నారు.

### తండాకు 50మందికి ఉద్యోగాలు టార్గెట్

ప్రతి తండా నుంచి 50మందికి ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పించేలా తాను ప్రణాళికలు తయారు చేస్తున్నానని మంత్రి దయాకర్‌రావు తెలిపారు. ఇక 10వ తరగతి చదివిన మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి, వారికి టెక్స్‌టైల్ పార్కుల్లో ఉద్యోగాలు ఇప్పించే బాధ్యతను తీసుకుంటాని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రెచ్చగొడుతున్నాయని, ఆ పార్టీకి ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించాలని గిరిజన యువతను కోరారు. ఈ 20రోజులు చిత్తశుద్ధితో తన గెలుపు కోసం శ్రమిస్తే తాను వచ్చే ఐదేళ్లు మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

# ఆగమాగమవుతున్న ప్రతిపక్షాలు

- ఏం తోచక ప్రభుత్వాన్ని బదునాం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలు
- వారి పాలనలో చేయని అభివృద్ధి ఇప్పడు ఎలా చేస్తారు..?
- వారి మాటలు విని మోసపోతే గోస పడుతాం..
- రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు
- గ్రామాల్లో మంత్రి దయాకర్‌రావు గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం
- కొడకండ్లలో పద్మశాలీలతో ఆత్మీయ సమ్మేళనం

పాలకుర్తి/పెద్దవంగర/కొడకండ్ల, నవంబర్ 9 : ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రతిపక్షాలు ఆగమాగమవుతూ ఏం చేయాలో తెలియక ప్రభుత్వాన్ని బదునాం చేస్తున్నాయని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. గురువారం పాలకుర్తి, పెద్దవంగర మండలాల్లోని పలు గ్రామల్లో పార్టీ శ్రేణులతో కలిసి వారు విస్తృత ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా కొడకండ్ల మండలకేంద్రంలోని పద్మశాలి భవనంలో ఏర్పాటు చేసిన పద్మశాలి ఆత్మీయసమ్మేళనంలో ఉషాదయాకర్‌రావు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రచారానికి వెళ్లిన ఆమెకు ప్రజలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉషాదయాకర్‌రావు, సుధాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చెబుతున్న మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. ఇది చేస్తాం.. అది చేస్తామని ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయన్నారు. మరి వాళ్లు ఇక్కడ పాలించిన సమయంలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అప్పుడు చేయనోళ్లు..ఇప్పుడు ఎలా చేస్తారని అన్నారు. వారి హామీలన్నీ నీటిమూటలే అన్నారు. ఏ ఒక్కటీ అమలు చేయరన్నారు. కర్ణాటక ప్రజలను మోసం చేసి ముంచిర్రు.. ప్రతిపక్షాల మాటలు వింటే మోసపోయి గోసమడుతామన్నారు. బీఆర్ఎస్ పాలనతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. సమగ్రాభివృద్ధి సాధించినట్లు చెప్పారు. వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయంపై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపాయని, సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషితో ఈ ఆలయాన్ని మరో భద్రాద్రిగా తీర్చిదిద్దారని తెలిపారు. కొడకండ్ల మండల కేంద్రంలో మినీ టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు జరిగిందని, మండల కేంద్రం ఎంతో అభివృద్ధి జరిగిందని ఆమె తెలిపారు. టెక్స్ టైల్ పార్కు స్థానికులకు ఉపా ధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రజల మనిషిగా నిత్యం ప్రజలతో ఉండే మంత్రి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. పెద్దవంగరలో ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయి, బీఆర్ఎస్ మండల నాయకుడు సోమేశ్వర్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, మాజీ జడ్పీటీసీ కమలాకర్‌నాయక్, మండల పార్టీ మాజీ మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, శ్రీనివాస్, వెంకన్న, వెంకట్‌రెడ్డి, మల్లికార్జుచారి, సుధాకర్, కుమారస్వామి, పూర్ణచందర్‌యాదవ్, రాజుయాదవ్, బిక్షపతి, యూత్ నాయకులు హరీష్‌యాదవ్, అనుదీప్, రామ్మూర్తియాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కొడకండ్ల సమావేశంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, టీఎస్ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, ఏఎంసీ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, మసురం వెంకటనారాయణ, పద్మశాలి సంఘం సభ్యులు, పాలకుర్తిలో ఆయా గ్రామాలు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



పాలకుర్తి : వల్మిడిలో ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు



పెద్దవంగర : వడ్డెకొత్తపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న సుధాకర్‌రావు